39)బిలహరి

ప॥ అరయశ్రావణ బహుళాష్టమి చంద్రోదయాన। సిరులతో నుదయించె శ్రీకృష్ణుడిదివో॥

చ॥ వసుదేవుని పాలిట వర తపోధనము। యెసగి దేవకీదేవి యెదపై సొమ్ము।
సురాసుర గొల్లెతల సొంపు మంగళసూత్రము। శిరులై వుదయించె శ్రీకృష్ణుడిదివో॥

చ॥ నంద గోపుడుగన్న నమ్మిన నిధానము। పొందగు యశోదకు పూజదైవము।
మందల యావులకును మంచి వజ్రపంజరము। చెంది యుదయించినాడు శ్రీకృష్ణుడిదివో॥

చ॥ సేవసేసే దాసుల చేతిలోని మాణికము। శ్రీవేంకటాద్రినేచిన బ్రహ్మము।
వోవరి నలమేల్మంగ నురముపై బెట్టుగొని। చేవ దేర నుదయించె శ్రీకృష్ణుడిదివో॥